RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 155 సోమవారం మార్చి 31 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# ప్రమాదంలో పెంచికల్ దీన్నే చెరువు

# అలుగు బ్రిడ్జి

మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: నేరేడుచర్ల మండలం పెంచికల్ దీన్నే గ్రామం నుండి సోమారం గ్రామానికి వెళ్లే మెయిన్ రహదారిలో పెంచికల్ దిన్నె అలుగు బ్రిడ్జి ఉన్నది ఇది కొంత కాలం క్రితం రెండు చోట్ల బ్రిడ్జి కుంగిపోవడం జరిగింది. ఈ బ్రిడ్జి మీదుగా మిర్యాలగూడ మరియు సూర్యపేట వెళ్లే బస్సు రోజు రెండుసార్లు వెళ్తుంది బస్సులో వెళ్లే ప్రయాణికులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయభయంగా ప్రయాణిస్తున్నారు అదేవిధంగా అటు ఇటు వెళ్లే వాహనాలు రెండు ఒకే సైడ్ రావడం సోమారం గ్రామానికి వెళ్లే మార్గంలో మూలమలుపు ఉండటం వలన వాహనాలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగ ముందే అధికారులు లేదా ప్రజాప్రతినిధులు బ్రిడ్జికి మరమ్మత్తులు లేదా పునర్మించాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.





స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం మార్చి31 ( మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ):అక్రమ వసూళ్ళకి అడ్డాగా మారిన నల్లగొండ జిల్లా సబ్ రిజిస్టార్ వారి కార్యాలయం అక్రమవసూళ్ళే ద్యేయంగా పనిచేస్తున్న సబ్ రిజిస్టార్ కాసుల కోసమే రాబందుల్ల ఎదురుచూస్తున్న సిబ్బంది కార్యాలయం మాటున దుకాణాలు కలుసొస్తున్న ఆన్ లైన్ లొసుగులు వివాదం ఉంటే ఓ రేటు. లేకుంటే మరో రేటు నల్లగొండ జిల్లా సబ్ రిజిస్టార్ కార్యాలయం కేంద్రంగా నిలువు దోపిడీ సబ్ రిజిస్టార్ పెట్టుకున్న సొంత రూల్స్ తెలవక నేరుగా పేపర్స్ తీసుకొని వెళితే మరి తప్పవు తిప్పలు భారీగా చేతివాటం చూపిస్తున్న కార్యాలయ సిబ్బంది తుతూ మంత్రంగా జిల్లా అధికారుల పర్యవేక్షణ "అత్యంత పటిష్టమైన స్థిరాస్తి భద్రత కోసం ఏర్పాటు చేయబడిన విధానం రిజిస్ట్రేషన్ విధానం. ఈ రిజిస్ట్రేషన్ విధానంలో ఓ వ్యక్తి తనకంటూ సొంత అస్తిని ప్రభుత్వ రాజ ముద్రతో సగర్వంగా తనదంటూ చెప్పుకునేందుకు అన్ని విధాల ఇబ్బందులా చదువులేని వారు వస్తే చాలు, పులి తలలో జింక మెడ పెట్టినట్టే ఇది లేదు అది లేదు అంటూ వసూళ్లు ముడుపులు చెల్లించి నట్లయితే.. ఒకలాగా లేని చో మరోలాగా అది ఏమి తెలవని అభాగ్యులు వారు చెప్పే విదానం తెలవదు అంటు మబ్బుగా చూసి అయ్యా మీరు ఏం అయినా చేయండి అన్నది మొదలు ప్రభుత్వానికి సంబంధించి పలు పన్నులు చెల్లించినప్పటికీ డాక్యుమెంట్ చార్జెస్ అని అది తక్కువ అయింది ఇది తక్కువ అయింది అని ముచ్చెమటలు పట్టిస్తూ నిస్సహాయతలో వున్న ఆ బాధితులు తప్పక కార్యాలయ సిబ్బందికి సైతం ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితి. అదే ఎవరైనా వెంచర్ యజమాని వస్తే మాత్రం గంటలు గంటలుగా కూర్చో పెట్టుకొని పనులు చక చక చేసి తనదేనంటూ చేసి పంపుతారు రాజ్యాంగంలో అందరూ సమానులే అని మరి ఇంకెప్పుడు గుర్తుంచుతారో అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత నల్లగొండ. సబ్ రిజిస్టార్ పై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు... (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఎపిసోడ్ 3 అతి త్వరలో మీ ముందుకు)



